
ఈ
వారం
కథ

# గిరి గీయొద్దు

సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి



మార్నింగ్ స్కూల్ వదలి రెండు కిలోమీటర్ల దూరం సైకిల్ తొక్కుకొంటూ మా వూరికొచ్చే సరికి. శరీరమంతా సముద్రతీరమైంది. ఒంటి మీద నాలుగు చెంబులు చన్నీళ్లు గుమ్మరించు కొనే దాకా ఎండ జిడ్డు వదల్లేదు. కడుపునిండా పడ్డ కొత్తబానలోని వడగళ్లలాంటి నీళ్లు ఆకలిని చంపేశాయి.

పక్కగదిలోకెళ్లి కుర్చీలో కూచుని విసనకర్రతో విసరుకొంటూ సేదదీరుతున్నాను.

పంచలో అలికిడి అయింది.

'పీ పీ' మంటూ గొంతు చించుకునే చిన్ని కోడిపిల్లల అరుపు. వెనకే వాటిని ఓ వైపుగా తోలుతూ మా అమ్మ అదిలించే సవ్వడి.

తొంగి చూశాను.

నెల నిండని బుల్లి కోడిపిల్లలు దిక్కులు చూస్తూ మొత్తుకుంటున్నాయి. వెంటాడే ఒంటరితనాన్నించి తప్పుకోలేక పోతున్నాయి. నీళ్ల పెంకు వద్దకు ఆదరాబాదరా వెళ్లాయిగాని తాగేందుకు సంకోచిస్తున్నాయి.

తాగి చూపించే మార్గదర్శి తల్లి లేదు.

రెక్కల కింద దాచుకొని సేదతీర్చే అమ్మ కన్పించదు.

ఈ వైపునించి ఆ వైపుకు పిచ్చుక 'బుర్'మని వెళ్లినా ఉలికులికి పడుతున్నాయి. మొన్న ఆకాశంలోంచి ఏటవాలుగా దూసుకొచ్చిన బొల్లి గద్ద తమలో ఒక ప్రాణిని తన్నుకెళ్లిన దృశ్యం ఆ బుల్లి మెదళ్ల మీద ఎర్రగాలుల్ని రేపుతోంది.

నా గుండె ద్రవించింది.

తల్లిని పోగొట్టుకొని అవి అనుభవిస్తోన్న ఒంటరితనం పట్ల నా ఎద జాలిగా మూలిగింది.

మా అమ్మ ఏదేదో గొణుక్కుంటూ పిడికెడు బియ్యం నూక తెచ్చి వాటి ముందు విదిలించింది.

కొద్దిసేపు తటపటాయించాయి అవి.

రెండు గడుసు పిల్లలు ముక్కుల్ని నేలకేసి పొడవటంతో అన్నిట్లో చలనం వచ్చింది.

సన్నని ముక్కుల్ని నేలకేసి పొడిచినపుడు వచ్చే టకటకల్ని తన్మయంగా వింటూ వాటికేసి జాలిగా చూస్తూ గోడకానుకొని కూచుంది అమ్మ.

వారం రోజుల క్రితం వాటి తల్లి పోయింది.

రోజూ పొద్దు పొడిచేదాకా నిద్రలేవని పెద్ద పాప పాపని ఆ రోజు తెల్లారక ముందే లేచి చేసిన ఘనకార్యం కోడిపిల్లల గంప లేవనెత్తటం.

కరెంటు వెలుగులో పిల్లల్ని వెంటేసుకొని దిబ్బలోకి వెళ్లింది కోడి. నాన్న చెబుతూనే వున్నాడు - వురుగో వుట్రో వుంటుంది. ఇంట్లోకి తోల'మని.

ఆయన సూచనల్ని నేనంతగా పట్టించుకోలేదు.


బాగా తెల్లారింతర్వాత నోట్లో వుల్లేసుకొని తోముకొంటూ అరుగు మీద కూచుని వుంటే నాన్న చెప్పాడు "దిబ్బలో కోడిపిల్లలు అరుస్తున్నాయి చూడరా అబ్బీ!" అని.


దిబ్బలోకి నడిచాను.

మా దిబ్బ పక్కనే కొండా రామయ్య దిబ్బలోంచి వస్తోంది శబ్దం.

అటు ఇటు తిరుగుతూ 'పీ పీ' మంటూ మొత్తుకుంటున్నాయి కోడిపిల్లలు.

తల్లి కోడి కన్పించలేదు.




కడుక్కొని మంచం మీద కూచున్నాడు.

నా కెందుకో మనస్సు లోపలి పొరల్లో కాస్త సిగ్గుగా అన్పించింది. పడవను శక్తి లేకున్నా అమ్మానాన్నలు చేసే పని నన్ను బాధపెడ్తోంది.

ఇంట్లోకి వెళ్ళగానే ఇందిర అంది "వాళ్లట్లా పేడకాండ్లు ఎయ్యడం, కసువూడ్చి దిబ్బలెయ్యడం పాలించుకోమను. మనకు సిగ్గుబోతాంది. టీచర్ను కన్నోల్లయి ఆ పనుల్జేస్తాండరని అందరూ ఆడిపోసుకుంటాండ్రు... పక్కింటి ముసిలోన్ని సూడు. ఏ పనీ సెయ్యకుండా ఎట్టా కట్టడి సేసిన్రో. ఈథిలోకి గూడా వచ్చేదానికి లేదు. ముసిలోల్లంటే అట్టుండాల" అంటూ నసబెట్టింది.

ఇందిర చెప్పింది నిజమే.

రామయ్యను బాగా కంట్రోల్ జేశారు కొడుకు కోడళ్లు.

బతుకంతా కాయకష్టంజేసి భూముల్లో బంగారం పండించాడాయన. తన కొడుకు తరమంతా కూచుని తిన్నా తగ్గిపోనంత డబ్బు కూడబెట్టాడు. ఇప్పుడు తన కొడుకు భూముల్ని కోరుకు గుత్తకిచ్చి కూచుని తింటోంటే భరించలేకపోయాడు. తాను సేద్యం చేయలేని స్థితి కాబట్టి తన అక్కసంతా గొణుగుడు రూపంలో వెళ్లగక్కసాగాడు.

అది వాళ్లు సహించలేకపోయారు.

'ముసలితనం పైబడింది.నువు చెయ్యొద్దు పెట్టొద్దు. ఇంట్లో పడుండ'మన్నారు. ఒక గది చూపించారు. బైటకొస్తే మందలిస్తారు.

వీథుల్లో తన ఇంటి ముందు పేడ వేసేందుకు లేదు.

కల్లాల్లో కసవెత్తేందుకు లేదు.

పన్జేయలేని సోమరిపోతుల్ని మందలించేందుక్కూడా లేదు.

ఇంట్లోనే కూచుని వుండాలి.

వీథుల్లో సంభాషణలు చెవుల్లో సోకినపుడు, పైర్ల గురించి ఏవైనా చిక్కు సమస్యలొచ్చి వాదించుకొంటున్నపుడు ఎదలోపల్నించి తన్నుకొచ్చే అనుభవ సారాన్ని ఆపలేక బైటకొస్తాడు. తన అభిప్రాయాన్ని చాటుతాడు. కారణాలు చూపి గట్టిగా సమర్థించుకొంటాడు.

కొట్లాడినట్లే వుంటుంది ఆయన వాదన.

అంతలో కొడుకు కోడలు 'గయ్'మని తగులుకోవటంతో "నేనేం తప్పు మాట్లాడ్తాండ?" అంటూ చిన్నబోతాడు.

"నువ్వేది మాట్లాడినా కొట్లాడినట్లే వుంటది. మాట్లాడను చేతగాదు. నీ కెందుకొచ్చిన గొడవ? ఇంత తిండి దిని రామా క్రిష్ణా అంటా ఇంట్లో పడుండరాదూ!" అంటూంది కోడలు.

"తిండి కోసమే బతుకుతాండమా?" బుంగమూతి పెడతాడు.

"అయితే కొట్లాడు"

"ఆ... సిన్నప్పట్నించి కొట్లాటల్తో బతికే తప్పటోన్నే నేను. ఇప్పుడు మంచోన్నెట్లవుతా...?" అంటూ ఇంట్లోకెళతాడు.

ఇక ఆ రోజంతా బైటకు రాడు.

మొత్తానికి ముసలోణ్ని బాగా కంట్రోల్ చేశారు వాళ్లు.

ఇందిర కూడా ఎత్తిపొడుస్తోంది. "ఇంత తిని పడుండక ఈ ముసిలోల్ల కెందుకొచ్చింది? జారిపడి కాలో సెయ్యో ఇరిగితే ఎట్లా?" అని.

విరిగినందుకు కాదు, తర్వాత పోషించేందుకు భయం అది.

నాక్కూడా అన్పించింది "ఎందుకొచ్చిన శ్రమ?" అని.

మొదట అమ్మకు చెబుదామనుకొన్నాను. చెవి వద్ద కేకలేసినా ఆమెకు విన్పించదు. సైగల్తో మాట్లాడాల్సిందే. నాన్నకు చెబితే ఆయనే వివరిస్తాడు.

చెప్పాలనుకొంటూనే రెండ్రోజులు గడిచాయి. ఆయన వద్ద నాకింకా భయమే.

సాయంత్రం మా బర్రెదూడ కుంటుతూ కన్పించింది. ఎవరో కాలికేసి రాయితో కొట్టారు.

చిన్ని దూడ. మూణ్నెళ్ల దూడ. తెల్లటి పెయ్యదూడ. అదేం అపకారం చేసిందనో అంతలావు శిక్ష వేశారు దుర్మార్గులు? పక్క గాడి వద్దకు వెళ్తే మాత్రం ఏం తింటుందని అది!

నాన్న తిట్టుకొంటూనే దానికి వైద్యం చేశాడు. ఎర్రమట్టి గుడ్డను చుట్టి పసువు పట్టు వేశాడు.

కోడి పిల్లల్ని చూస్తున్నపుడంతా, బర్రె దూడను చూస్తున్నపుడంతా అమ్మానాన్నలు తమ బాధను తిట్ల రూపంలో కక్కుతూనే వున్నారు.

నాన్న పేడ వేయటం చాలించలేదు.

అమ్మ కసవూడ్చటం ఆపలేదు.

ఇందిర నా చెవి వద్ద నసబెట్టటం మానలేదు. పక్కింటి ముసలోణ్ణిలా వీళ్లనూ కంట్రోల్ చేయాలని తహతహగా వుంది ఆమెకు.

నేను సాయంత్రంగా నాన్న వద్దకు చేరి గొంతు సవరించుకొన్నాను. "నాయనా! నేను టీచర్ని. నాకొచ్చే జీతంతో మనం బతకడానికి ఇబ్బంది లేదు. మీరు పేడెయ్యడం, కసవూడ్చడం చేస్తే నా పరువు బోదూ?" అన్నాను మెల్లిగా.

నన్నో పిపీలికాన్ని చూసినట్లు చూసి చిన్నగా నవ్వాడు నాన్న. "యానించొచ్చిందబ్బీ నీకు పరువు?" అన్నాడు.

"మా బతుకంతా మట్టిలో మునిగినం. పేడలో పొర్లాడినం. కసవులో మెసిలినం. మట్టే మాకు దేవత. పేడే పరమాత్మ. మట్టిలో మా సెమట కలిస్తే యింత తిండి పుట్టింది. నిన్ను సదివించే సత్తువ పుట్టింది. నువ్వు సదూకున్నెవు. సుఖంగా బతికే ఉద్యోగం సంపాదించుకొన్నెవు. నా కొడుకును ఇంతోన్ని సేసిన మట్టిని నేనెట్లా మరవాల? ఈ పేడను మరిస్తే మా అమ్మను మరిచినట్లేగదొరే!" అన్నాడు ఉద్వేగంగా.

"ముసలి ముప్పు గదా! ... జారి పడితే... " అన్నాను నసుగుతూ.

"ఈ పేడా, ఈ మట్టీ చిన్నప్పట్నుంచీ మాకు సావాసగాల్లే. మాకు సెరుపుజెయ్యవు" చెప్పాడు.

పురాణాల్ని ఔపోసన పట్టిన ఆయనతో ఇంకేం మాట్లాడాలో నాకు తోచలేదు.

లేచి బైటకెళ్లాను.

నాకు అనుమానమేసింది.

చుట్టూ పారజూశాను.

పేడకుప్ప చాటున పడిపోయి వుంది నిస్తేజంగా.

రెండంగల్లో వెళ్లి దాన్ని ముట్టుకొన్నాను.

ప్రాణం పోయి కొద్దిసేపే అయినట్లుంది.

నాకు ఆశ్చర్యమేసింది.

కోడిపిల్లల్ని పిల్చుకొంటూ నాన్నవద్ద కెళ్ళాను.

బాధతో కూడిన కోపాన్ని ప్రదర్శించాడు ఆయన. "నా మాట వింటివా?" అంటూ నిందించాడు. "వాటి గతి ఏంగాను?" అన్నాడు.

"పురుగు ముట్టిందేమో?" అన్నాను.

"పురుగు ముట్టిందో - ఎవుడన్నా రాయేసిండో?" నాన్న అనటంతో కోడినంతా పరీక్షించి చూశాను.

తల మీద దెబ్బ కన్పించింది. తోలు చీరుకుపోయి ఎర్రగా వుంది. ఎవరో రాయితో కొట్టారు.

ఏం అపకారం చేసిందని. అది?

ఎవరయిందీ తెలీని ఆ వెధవ కేసి తిట్ల వర్షం కురిపించాడు నాన్న. విషయం తెలిసి అమ్మ కూడా గొంతు కలిపింది.

ఆ రోజుట్నించి తల్లిలేని ఆ కోడిపిల్లల్ని చూస్తున్నపుడంతా ఏదో ఒంటరితనం నన్ను వెంటాడినట్లుగా ఫీలవుతాను.

అమ్మ మాత్రం తన బాధను తిట్ల రూపంలో ప్రదర్శిస్తూనే వుంటుంది.

"అన్నం తిందూరా!" ఇందిర పిలుపుతో ఆలోచనల్నుంచి తేరుకున్నాను.

"ఏం కూర?"

"పప్పు"

అయిష్టంగా లేచాను. పీట మీద కూచోగానే పళ్ళెం తెచ్చి ముందుంచింది.

"ఇంత అన్నమొద్దు. తీసెయ్" అన్నాను.

ఇందిర తీయబోతోంటే కూర వాసన ఘాటుగా ముక్కుపుటాలకు పోకి ఆగమన్నట్లుగా సైగ చేశాను.

కూర కొద్దిగా నాలుక మీదేసికొన్నాను.

పుల్లని రుచి. పుల్లని కమ్మని వాసన.

పచ్చిమామిడి బద్దలు ఉడికిన పులుపు.

ఎక్కణ్నించి పుట్టిందో ఆకలి కడుపులోంచి ఎగదన్నుకొచ్చింది. మారు పెట్టించుకొనేదాకా చల్లారలేదు.

"అబ్బబ్బ! ఈ ముసలోళ్ళ గొనుగుడు ఇన్లేక సస్తాండ. రోజు రోజుకు జాస్తయితాంది" ఇందిర స్వగతంగా అంటోంది. నాకు విన్పించాలనే తన ప్రయత్నమంతా. చేయి కడుక్కొంటూ తలెత్తి చూశాను.

"ఊరికే తిట్టుకొంటాంటే సచ్చిన కోడి తిరిగొస్తదా?" అంది.

వాళ్ల గొణుగుడు మీద చాలాసార్లు అసహనాన్ని వెలిబుచ్చింది ఇందిర.

నేను మౌనంగా చేయి తుడుచుకొన్నాను.

కొద్దిసేపు నడుం వాలుద్దామంటే సాధ్యపళ్లేదు. ప్రకృతి వూపిరి బిగించినట్లుంది. మిద్దెలో వేడి ఎక్కువగా వుంది.

కళ్లంలో కెళ్లాను.

చింత, వేప చెట్ల నీడ దట్టంగా వుంది. అప్పుడప్పుడు పొలాల మీంచి గాలి వీస్తోంది గాని పొయ్యి మీద వేయించి పంపినట్లుంది. అయితే ఇంట్లోకన్నా మేలే అన్పించింది.

నీడలో కూచుని పుస్తకం తెరిచాను.

ఏదో అలికిడి అయి తలెత్తి చూసేసరికి గంప చంకన పెట్టుకొని మా అమ్మ వస్తూ కన్పించింది.

కల్లం బైటే వేపచెట్టు కొమ్మల కింద కొద్దిసేపు నిల్చుని అడపము విప్పి వక్కాకు తీసికొని నోటబెట్టుకొని గంప చేతికి తీసికొంది ఆమె.

కల్లాలు అయిపోగా మిగిలిన కసవును బందెర పారకతో కుప్పదోసి గంప కెత్తి దిబ్బలో పోయటం మొదలెట్టింది.

ఎర్రటి భయంకరమైన ఎండలో, నీడల్లో కూచునేందుక్కూడా సాధ్యంకాని ఈ మధ్యాహ్నం - కళ్లు సరిగ్గా కన్పించని, ఒంట్లో సత్తువ లేని ఆ ముసలి తల్లి చేస్తోన్న పనిని చూళ్లేక తలొంచుకొని ఇంటికి నడిచాను.

వద్దని చెబితే వినదు. "భూములకు సత్తవ కావద్దూ" అంటుంది.

చెట్ల కింద రాలిన ఆకు పొట్టు వూడ్చింది.

కనిపించిన పేడ తపకల్ని యేరింది.

కసవంతా గంపల్తో మోసింది.

అట్లనే ఎకరా భూమికి సరిపడే పేడదిబ్బ కల్లాల వద్దే తయారుచేసింది - ఈ మధ్య కాలంలోనే.

మిద్దెలో కూచున్నానన్న మాటేగాని శరీరమంతా వూటచెలమలాగుంది. రాయబోతే కాగితాలన్నీ ఖరాబవుతున్నాయి.

లేచి ఇంటి ముందు అరుగు మీదకెళ్లాను. పిల్లలు కొందరు బారాకట్ట ఆడుతున్నారు. పెద్దలు వులిజూదం ముందున్నారు.

నన్ను చూడగానే వులిజూదం వద్ద తావిచ్చారు.

ఆట ధ్యాసలో చెమట చిత్తడి స్ఫురించలేదు.

ఊపిరి బిగవట్టిన ప్రకృతిని గమనించలేదు.

అసలు పొద్దే తెలియలేదు.

వులి మేకలు మా మునివేళ్లను ఇంకా వదల్లేదు.

అంతలో మా నాన్న గొంతు విన్పించి తలెత్తి చూశాను.

"మా ఇంటి ముందు పేడకాడి నువ్వేసప్పోతే ఎట్టనే సుబ్బీ! ఇది మీ బరుగొడ్డు పెట్టింగి గాదు. ఇంగెప్పదూ మా యిండ్లకాడ పేడ తగలగాకు" అంటూ అరుస్తున్నాడు.

బిత్తరపోయి చూస్తోంది బుడ్డయ్యగారి సుబ్బమ్మ. ఈసారికి తప్పు క్షమించమన్నట్లుగా మొహం పెట్టి అక్కణ్నించి జారుకొంది.


నాన్న వంగి పేడ చేతుల్లోకి తీసికొని దిబ్బలో పడేసి వచ్చి చేతులు

## ఇ.వి.వి. ప్రిస్టేజియస్ పిక్చర్స్

క్రేజీ డైరెక్టర్ ఇ.వి.వి.సత్యనారాయణ తాజాగా దర్శకత్వం వహించబోయే చిత్రాలు, ఏవిధంగా చూసినా తనకి చాలా ప్రిస్టేజియస్ పిక్చర్స్. ఇప్పటి వరకు డైరెక్ట్ చేసిన సినిమాలన్నీ ఒక ఎత్తుకాగా, రేపు ప్రారంభం కాబోయే పిక్చర్స్ మరో ఎత్తు. ఇప్పటివరకు సత్యం డైరెక్ట్ చేసిన చిత్రాలన్నింటిలోను హాస్యానికే పెద్ద పీట వేశాడు. ఎన్నో ప్రత్యేకతలతో అత్యంత భారీగా, ప్రతిష్టాత్మంగా పద్మాలయా బ్యానర్‌పై నిర్మిస్తున్న కృష్ణ 300 వ చిత్రం, ఘరానా ప్రొడ్యూసర్ దేవీ వరప్రసాద్ మెగాస్టార్ చిరంజీవితో నిర్మిస్తున్న చిత్రం, పూర్తి మహిళా చిత్రం 'ఆమె' ఇప్పుడు ఇ.వి.వి. దర్శకత్వంలో ప్రారంభం కావడానికి సిద్ధంగా వున్న చిత్రాలు. ఇవి ఇ.వి.వి. గత చిత్రాల ఒరవడిలో కాకుండా పూర్తిగా డిఫరెంట్ స్టైల్‌లో రూపొందింపబడుతున్నాయి. సత్యం సత్తాని మరో కోణంలో చూపించే ఈ మూడు చిత్రాలు సూపర్‌హిట్ అయితీరుతాయని ఆశిద్దాం.



--కుమారి




నా అసమర్థత మీద ఇందిర విసుక్కొంటోంది. ఊర్లో వాళ్ల హేళనల్ని భరించలేనంటోంది.

నేను గట్టిగా మరోసారి నాన్న వద్ద ప్రయత్నించాలనుకొన్నాను. కొంతయినా కంట్రోల్ చేయాలి.

అదే ఆలోచనలతో రాత్రి నిదురించాను.

అర్థరాత్రి మెలకువ వచ్చింది.

ఒంటికి పోసుకునేందుకు దిబ్బలోకి వడిచాను.

కొట్టం వారగా సందులోంచి దిబ్బలోకి అడుగేయబోతూ అక్కడి దృశ్యాన్ని చూసి ఒక్కసారిగా ఆగిపొయ్యాను.

శిలలా నిల్చుని అటే చూడసాగాను.

అప్పుడే నెల పొడిచినట్లుంది. సన్నని వెన్నెల వెలుగులో వెలగచెట్టు కింద మా దిబ్బ మీద నిల్చుని వున్నాడు.

తేలిగ్గానే పోల్చుకొన్నాను.

పక్కింటి ముసలోడు కొండా రామయ్య.

వంగి మా దిబ్బలో పేడ వాళ్ల దిబ్బలో విసరేస్తున్నాడు.

ఆశ్చర్యమేసింది నాకు.

విచిత్రంగా వుంది.

"మా ఎదవ నాకొడుకు వూరకుంటే ఈ పేడంతా – ఈధుల్లోని ఈ పేడంతా నేనేసుకొనేవాన్ని. మా దిబ్బ నిండించేవాణ్ణి" అంటూ ఇంకా విసర్తున్నాడు పేడను.

దయ్యం పట్టిన వాడిలా వూగిపోతున్నాడు.

నాకర్థమైంది.

ఆక్రోశం పట్టలేకపోతున్నాడు ఆయన.

అణచిపెట్టిన స్ప్రింగులా ఫీలవుతున్నాడు.

మా కోడిని చంపిందీ, దూడ కాలు విరగ్గొట్టిందీ ఎవరో ఇప్పుడు తెలిసిపోయింది.

పేడ వేసేందుకూ, కసవూడ్చేందుకూ, కోళ్లను పాకేందుకూ, దూళ్లను పెంచేందుకూ స్వేచ్ఛ కోల్పోని మా అమ్మా వాన్నల మీద అసూయగా వుంది ఆయనకు.

తన సహజ వ్యాపకానికి దూరంగా గీచిన గిరిలో గడుపుతోన్న జీవితం పట్ల ఆక్రోశంగా వుంది.

ఆలోచిస్తూ వెనుదిరిగాను.

దీనంతటికీ కారణం ఆయన చుట్టూ గీచిన గిరి.

తెల్లారేలోపు ఒక దృఢమైన నిర్ణయం తీసికొన్నాను – 'మా అమ్మానాన్నల చుట్టూ ఎప్పుడూ గిరిగీసేందుకు ప్రయత్నించకూడ'దని.

ఇందిరకు వివరంగా సర్దిచెప్పాను.


# వెదుకుతూ వేసారి పోనవసరము లేదు
# విజయమే వస్తుంది మిమ్మల్ని వెదుకుతూ!




మీరు సరళముగా ఆంగ్లములో మాట్లాడాలని కోరుకుంటున్నారా?

ఇంట్లో ఉంటూనే, సులభముగా ఆంగ్లము నేర్చుకోవాలనుకుంటున్నారా?

మీ జవాబు "అవును" అయినట్లయితే, వెంటనే తీసుకోండి ఒక పోస్ట్ కార్డుని.

అందులో మీ పేరు, విలాసం వ్రాసి, ఈరోజే మాకు పంపించండి.

పూర్తి వివరములు మీకు తిరుగు టపాలో పంపుతాము.

మా చిరునామా

VIVEKANANDA INSTITUTE

Post Box No. A.J., 4986,
9 (T) Natesan Street, T. Nagar, Madras - 600 017

విజయపథం చేరుకోవాలంటే
వివేకానందా ఇన్‌స్టిట్యూట్